

శివాలయం చౌరస్తా సమీపంలో నిర్వహించిన ఫలహారబండ్ల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠాగోపాల్



చప్పల్‌బజార్‌లో ఫలహారం బండ్ల ఊరేగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి ఆధ్వర్యంలో బాకారంలో నిర్వహిస్తున్న ఫలహారం బండి ఊరేగింపు



మోతీ మార్కెట్‌లో ఫలహారం బండి, తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.గౌతంరావు, ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్, కోశాధికారి సూర్యప్రకాష్ సింగ్



గాంధీనగర్‌లో ఫలహారబండి ఊరేగింపును ప్రారంభిస్తున్న బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సాయికుమార్



మేదరబస్తీలో రేషం మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

ఘనంగా ఫలహారం బండ్ల ఊరేగింపు

శివశక్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, కళాకారుల వేషధారణ, డీజే, దప్పుచప్పుళ్లకు అనుగుణంగా యువత నృత్యాలు, మహిళల కోలాటాల మధ్య ఫలహారపు బండ్ల ఊరేగింపు కనులపండువగా సాగింది. ఆషాఢమాసం బోనాల ఉత్సవాల నేపథ్యంలో సోమవారం కూడా అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లోని అమ్మవారి ఆలయాలకు భక్తులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

- ముషీరాబాద్/అంబర్‌పేట, జోన్ బృందం, జూలై 29 (ఆంధ్రజ్యోతి)



బాగ్ అంబర్‌పేటలో తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి దంపతులు



రాంనగర్ చౌరస్తాలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ముషీరాబాద్ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరేంద్రగుప్తా, శ్రీకాంత్‌గుప్తా



కాచిగూడలో ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు కృష్ణారెడ్డి, శ్రీనివాస్ గౌడ్



బాకారం పోచమ్మ ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ పులి సందీప్‌గౌడ్ తదితరులు



ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించిన శ్రీకాంత్ యాదవ్‌ను సన్మానిస్తున్న ముఠా జైసింహ, బీఆర్ఎస్ నాయకులు శివముదిరాజ్, శ్రీధర్‌చారి



ముషీరాబాద్‌లో అమ్మవారి ఆలయం వద్ద ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ యూత్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి అరవింద్ కుమార్‌యాదవ్, కాంగ్రెస్ గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్



అంబర్‌పేటలో బోనాల వేడుకల్లో పాల్గొన్న జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ డీపీ పద్మావతి రెడ్డి



అమ్మవారి ఆలయం వద్ద కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్, కమలానెహ్రూనగర్ అధ్యక్షుడు అరుణ్ కుమార్



నల్లకుంటలో అమ్మవారి ఆలయంలో కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణాగౌడ్ తదితరులు



జెమిని కాలనీ పోచమ్మ ఆలయంలో పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, పూజారాజు తదితరులు



బాకారంలో ఆలయం వద్ద ముషీరాబాద్ నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షుడు అతినగరం సురేష్ తదితరులు



కవాడిగూడ తాళ్లబస్తీ మైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించిన కార్పొరేటర్ జి.రచనశ్రీ, నేతలు ప్రభాకర్ గంగపుత్ర, శంకర్, శ్రీనివాస్, కుమార్, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు



దోమలగూడ అడ్వకేట్‌కాలనీలో ఉన్న బాలాత్రిపుర సుందరీ దేవి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆలయ చైర్మన్, మాజీ కార్పొరేటర్ టి రవీందర్ తదితరులు



ముషీరాబాద్ మహాకాళి ఆలయంలో భవిష్యవాణి చెపుతున్న స్వర్ణలత

అమ్మవారి ఆలయాల వద్ద భవిష్యవాణి

బోనాల ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు సోమవారం ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లోని పలు ఆలయాల వద్ద రంగం కార్యక్రమం వినిపించారు. భవిష్యవాణిని వినేందుకు ఆలయాల వద్దకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.

రామునగర్/ముషీరాబాద్/బర్కత్‌పుర, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్‌లోని మహాకాళి దేవాలయంలో, జెమినికాలనీ పోచమ్మ ఆలయాలలో సోమవారం సాయంత్రం రంగం కార్యక్రమం నిర్వహించారు. కుమారి స్వర్ణలత ఆలయ ప్రాంగణంలో పచ్చికుండపై నిలబడి భవిష్యవాణి వినిపించారు. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, పాడిపంటలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు. విషజ్వరాలు సోకే ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తనను కొలిచిన వారికి కొంగుబంగారమై నిలుస్తానని పేర్కొన్నారు. ప్రతి పౌర్ణమినాడు హోమం నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజూ ఆలయంలో దూపదీప నైవేద్యాలు సమర్పించి పూజలను మరింత ఘనంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ ఈవో సత్యనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు వై.చంద్రమౌళి, ఆలయ కమిటీ చైర్మన్ ఎయిర్‌టెల్ రాజు, బీఆర్ఎస్ నాయకులు శివముదిరాజ్, జి.రాజు, వంగాల నిర్సంగ్ రావు, బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజిరెడ్డి, లింగంగుప్తా, పట్నం నాగభూషణం గౌడ్, సతీష్ గౌడ్, బీజేపీ నాయకులు జమాల్‌పురి నందు, ఆయూష్, జెమినికాలనీ పోచమ్మ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, పూసరాజు, కోశాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అంబర్‌పేట మహాకాళి ఆలయంలో భవిష్యవాణి చెబుతున్న విజయ్‌కుమార్

అంబర్‌పేట మహాకాళి ఆలయంలో..

అంబర్‌పేట మహాకాళి దేవాలయంలో, కాచిగూడ డివిజన్ నింబోలిఅడ్డ వద్ద గల మహాకాళి అమ్మవారి ఆలయాల వద్ద సోమవారం ఉదయం రంగం కార్యక్రమం నిర్వహించారు ఏర్పుల విజయ్‌కుమార్ భవిష్యవాణిని వినిపించారు. ఈ సారి వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు. అంబర్‌పేట మహాకాళి దేవాలయానికి సంబంధించిన హనుమాన్ దేవాలయ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, ఫ్లై ఓవర్ నిర్మాణం వల్ల కనుమరుగైన బొంద్రాయిని వెంటనే పునర్నిర్మించడానికి సమష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి.పద్మావెంకట్‌రెడ్డి, అంబర్‌పేట దేవస్థాన ప్రతినిధులు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌గౌడ్, గడ్డం లక్ష్మణ్‌గౌడ్, వైశంకర్‌గౌడ్, రంగంపల్లి రాజు, మల్లికార్జున్, సీహెచ్ సుధాకర్, దోమకొండ కిషోర్, గడ్డం శ్రీధర్‌గౌడ్, పి.గిరిధర్‌గౌడ్, చింతల శ్రీనివాస్‌ముదిరాజ్, సత్తిబాబు, శ్రీరాములుముదిరాజ్, పాండు తదితరులు పాల్గొన్నారు.



ఘటం ఊరేగిస్తున్న గౌతమ్‌కుమార్ పటేల్, చిత్రకుమార్ గౌడ్ తదితరులు

కట్టమైసమ్మ ఆలయంలో ఘటం ఉరేగింపు, గంగతెప్ప పూజ

కవాడిగూడ, జూలై 29 (ఆంధ్రజ్యోతి): లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో ఘటం ఊరేగింపు, గంగతెప్ప పూజ, గావు, బలిగంప పూజలు సోమవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పింగళి వెంకట్రామిరెడ్డి హాలు నుంచి ఘటం ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ జి.రచనశ్రీ, బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, రాజాగౌడ్, పరిమళ్ కుమార్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పురస్కారాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

చిక్కడపల్లి, జూలై 29(ఆంధ్రజ్యోతి): కళానిలయం సాంస్కృతికసేవా సంస్థ ఆధ్వర్యంలో జ్ఞానపీఠ పురస్కారగ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి 93వ జయంతి సందర్భంగా సినారె ప్రతిభా పురస్కారాలు ఈనెల 31న త్యాగరాయగానసభలో ప్రదానం చేస్తున్నట్లు ఆ సంస్థ కార్యదర్శి సురేందర్ తెలిపారు. ఈ సందర్భంగా అవార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. సామాజిక కార్యకర్తలు, సేవా సంస్థల ప్రతినిధులు, కళాకారులు, కవులు, సంగీత, సాహిత్య, గాన, కళా, సేవా ఉపాధ్యాయ, నటీనటులు, రాజకీయ నాయకులు, వ్యాపారులు, జర్నలిస్ట్ రంగాలవారు దరఖాస్తు చేయవచ్చునని ఇతర వివరాలకు 9550512032 నంబర్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

8న ఎంఎంఎన్ సంస్థ ప్రథమ వార్షికోత్సవం

బర్కత్‌పుర, జూలై 29 (ఆంధ్రజ్యోతి): సేవా కార్యక్రమాలను విస్తరింపజేయడానికి అదేవిధంగా పారిశ్రామిక రంగంలో రాణించడానికి ఏర్పాటు చేసిన ఎంఎంఎన్ సంస్థ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఆగస్టు 8న నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు మడిపడిగె రాజు తెలిపారు. సోమవారం కాచిగూడలోని హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్‌లోని ఎస్‌వీఐటి కన్వెన్షన్‌హాల్‌లో ఈ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు విపిన్, సిద్ధు, శ్రీకాంత్, దీప్తి, సత్యవతి, ప్రసన్న, తేజశ్రీ, శ్రీధర్, సంతోష్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆగస్టు 15 వరకు మందబాట

బర్కత్‌పుర, జూలై 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గొల్లకురుమలను అన్ని రంగాల్లో పూర్తిగా విస్మరించిందని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోచబోయినన శ్రీహరియాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ ఆరోపించారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రివర్గంలో గొల్లకురుమలకు స్థానం కల్పించాలని, నామినేటెడ్ పోస్టుల భర్తీలో ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 30 నుంచి ఆగస్టు 15 వరకు గ్రామాలలో గొల్లకురుమల మందబాట నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే ఆగస్టు 15 తరువాత నగరంలో లక్షలాది మందితో గొర్ల కాపరుల జనజాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. సమావేశంలో సంఘం నేతలు అయోధ్య యాదవ్, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, దేవరాజుయాదవ్, రాములుయాదవ్, చంద్రమౌళియాదవ్, సత్యంయాదవ్, నాగరాజుయాదవ్, సమ్మయ్యయాదవ్, సాగర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిని ఓల్డేజ్‌హోమ్‌లో చేర్చిన పోలీసులు



వృద్ధురాలితో ఇన్‌స్పెక్టర్ సీతయ్య

చిక్కడపల్లి, జూలై 29 (ఆంధ్రజ్యోతి): ఎవరూ లేని ఓ వృద్ధ మహిళను చిక్కడపల్లి పోలీసులు చేరదీసి ఓల్డేజ్‌హోమ్‌లో చేర్పించారు. హిమాయత్‌నగర్‌కు చెందిన 70 సంవత్సరాల వృద్ధురాలు ఎరమిల్లి లాలమ్మ భర్త గతంలో చనిపోయాడు. ఆంధ్రప్రదేశ్ విజయవాడకు చెందిన ఆమె బాగోగులు చూసుకోవడానికి కుటుంబీకులు, సన్నిహితులు ఎవరూ లేరు. విషయం తెలుసుకున్న చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య ఆమెను సోమవారం పీఎస్‌కు తీసుకువచ్చి బోజనం పెట్టించారు. ఆమెకు పాదరక్షలు ఇప్పించి ఘట్‌కేసర్‌లో ఉన్న ఓల్డేజ్‌హోమ్‌లో చేర్పించారు.

భద్రతాప్రమాణాలు పాటించని కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

చిక్కడపల్లి, జూలై 29(ఆంధ్రజ్యోతి): భద్రతా ప్రమాణాలు పటించని కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని నిరుద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ప్రమాదంలో మరణించిన ముగ్గురు సివిల్స్ కోచింగ్ విద్యార్థులకు చిక్కడపల్లిలోని సిటీసెంట్రల్ లైబ్రరీలో సోమవారం వారు నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ నాయకుడు దూదేకుల సలీమ్ మాట్లాడుతూ ఢిల్లీలో సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు మరణించిన ప్రమాద సంఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కోచింగ్ ఇనిస్టిట్యూట్‌లపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అశోక్‌నగర్, చిక్కడపల్లి, అమీర్‌పేటలోని ఇనిస్టిట్యూట్‌లలో భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని అన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడుతున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శివతేజ, ప్రవీణ్ తదితర విద్యార్థినాయకులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

నిర్వహణను పట్టించుకోని హాస్టళ్లను మూసివేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జావిద్

హైదరాబాద్ సిటీ, జూలై 29 (ఆంధ్రజ్యోతి): నిర్వహణను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ హాస్టళ్లను మూసివేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జావిద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని అమీర్‌పేట్, చిక్కడపల్లి, అశోక్‌నగర్, దిల్‌సుఖ్‌నగర్‌లో ప్రభుత్వ ఉద్యోగాల కోసం కోచింగ్ తీసుకునేందుకు వచ్చిన నిరుద్యోగుల జీవితాలతో హాస్టల్ నిర్వాహకులు చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. కనీస వసతులు కల్పించకున్నప్పటికీ నెలకు వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ఢిల్లీలో జరిగిన ఘటనను దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి నిర్వహణ సరిగాలేని హాస్టళ్లను మూసివేసి నిరుద్యోగులను కాపాడాలని ఆయన కోరారు.



మృతులకు నివాళులర్పిస్తున్న నిరుద్యోగులు

'మోడల్ స్కూళ్లలో పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి'

రాంనగర్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులతో పాటు నిబంధనలకు అనుగుణంగా బదిలీలు వెంటనే పూర్తి చేయాలని, మిగిలి ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి 12నెలల గౌరవ వేతనం, ఉద్యోగ భద్రతతోపాటు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ లెక్చరర్స్ పోరం (టీఎల్ఎఫ్) రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం చిక్కడపల్లిలో జరిగిన తెలంగాణ లెక్చరర్స్ ఫోరం, అనుబంధ సంఘాల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణయ్య ప్రధాన కార్యదర్శి వేణు, కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు గోపినాథ్, అక్రమ్, ఫరీద్, తిరుపతి, రవి, జనార్దన్, ఆంజనేయులు, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాలనే అవలంబిస్తోంది'

హైదరాబాద్ సిటీ, జూలై 29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాలే అవలంబిస్తూ ఆర్టీసీ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ఎస్‌డబ్ల్యూయూ ఐఎన్‌టీయూసీ టీజీఎస్‌ఆర్టీసీ ఇన్‌చార్జి ప్రధాన కార్యదర్శి సయ్యద్ మహమూద్ ఆరోపించారు. టీజీఎస్‌ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించకుండా కార్మికుల హక్కులను హరించే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. సోమవారం ముషీరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ సంస్థలో లేని పద్ధతిని టీజీఎస్‌ఆర్టీసీలో పెట్టి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని దీంతో కార్మికులపై భారం పడుతుందన్నారు. ఆర్టీసీ కార్మికులకు బాండ్ డబ్బులు చెల్లించడం, ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడం, కార్మికులతో 16,17 గంటలు డ్యూటీలు చేయించే పద్ధతులు అవలంబిస్తుందంటూ ఆరోపించారు. త్వరలో ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇవే విధానాలు కొనసాగిస్తే కోర్టులను ఆశ్రయించి ప్రత్యక్ష చర్యలకు పిలుపునిస్తామని వారు పేర్కొన్నారు.

592 రూట్‌లో ఆర్టీసీ బస్సులు

- మెహిదీపట్నం నుంచి కందవాడ గ్రామానికి 3 బస్‌ట్రిప్పులు

హైదరాబాద్ సిటీ, జూలై 29 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ నుంచి శివారు ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు పెంచేదిశగా గ్రేటర్ ఆర్టీసీ చర్యలు చేపట్టింది. కొత్తగా 592 రూట్‌లో మెహిదీపట్నం నుంచి కందవాడ గ్రామానికి 3 బస్ ట్రిప్పులను మంగళవారం నుంచి నడుపుతున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మెహిదీపట్నం నుంచి కందవాడకు ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.55 నిమిషాలకు, కందవాడ నుంచి మెహిదీపట్నంకు ఉదయం 9.25, మధ్యాహ్నం 2.45, సాయంత్రం 5.10 నిమిషాలకు బస్ ట్రిప్పులు అందుబాటులో ఉంటాయన్నారు. మెహిదీపట్నం డిపోకు చెందిన బస్సులు మెహిదీపట్నం నుంచి వయా నానల్‌నగర్, లంగర్‌హౌస్, టీకే బ్రిడ్జి, బండ్లగూడ క్రాస్‌రోడ్, ఆరెమైసమ్మ, అప్పా, గోల్డెన్ ఫామ్స్ ఉస్మాన్‌సాగర్ క్రాడ్‌రోడ్స్, అజీజ్‌నగర్, హిమాయత్‌నగర్ క్రాస్‌రోడ్, మోయినాబాద్, కనకమామిడి ఎక్స్‌రోడ్, కేతిరెడ్డిపల్లి క్రాస్‌రోడ్, అప్పారెడ్డిగూడ క్రాస్‌రోడ్, టోల్‌కట్టా క్రాస్‌రోడ్, ముడిమల్ క్రాస్‌రోడ్, కందవాడ ఎక్స్‌రోడ్, మల్లాపూర్, కాసారం, కందవాడ, చేవేళ్ల వరకు బస్సులు నడుపుతామన్నారు. ప్రయాణికుల అవసరాలమేరకు ట్రిప్పుల సంఖ్య పెంచుతామన్నారు.

'వ్యవసాయ శాఖలో ఉద్యోగుల బదిలీ చేపట్టాలి'

రాంనగర్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వ్యవసాయ శాఖలో బదిలీలను వెంటనే చేపట్టి జీవో ఎంఎస్ నంబర్ 80 ప్రకారం నిష్పక్షపాతంగా బదిలీలు జరపాలని తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ శాఖలో దీర్ఘకాలంగా బదిలీలు నిర్వహించకపోవడం వల్ల చాలామంది ఒకే ప్రాంతంలో ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. దీంతో ఉద్యోగం చేస్తున్న భార్యాభర్తలు, దివ్యాంగ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డితో పాటు 33 జిల్లాలకు చెందిన అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

కాశీలో మహాచండీహోమం

రాంనగర్, జూలై 29 (ఆంధ్రజ్యోతి): రాంనగర్ ఆర్యవైశ్య సంఘం, రాంనగర్ ఫ్యామిలీ వేల్పేర్ ఆసోసియేషన్‌ల ఆధ్వర్యంలో సోమవారం కాశీలోని గంగానది ఒడ్డున గల హనుమాన్‌ఘాట్ వద్ద లోక కల్యాణార్థం మహాచండీహోమం నిర్వహించారు. రాంనగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెనిశెట్టి సుధాకర్ గుప్తా ఆధ్వర్యంలో రాంనగర్ ఆర్యవైశ్య సంఘం, అసోసియేషన్‌కు సంబంధించిన 140మంది సభ్యులు కాశీ విశ్వేశురుడు, అయోధ్యలోని శ్రీరాముని దర్శనం కోసం ఈనెల 25న నగరం నుంచి బయలుదేరి వెళ్లారు. దర్శనాల అనంతరం సోమవారం హనుమాన్ ఘాట్ వద్ద మహాచండీ హోమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎర్రం శ్రీనివాస్, నేతి సత్యనారాయణ, చామల శ్రీనివాస్, పోకలా నాగేందర్, నేతి లక్ష్మణ్, కృష్ణ, తొలుపునూరి సత్యం, సత్యవర్ధన్, ఎలక్ట్రిల్ ప్రకాష్, వెంకటేష్ నేత, రవియాదవ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



మహాచండీ హోమంలో పాల్గొన్న రాంనగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు

ఏఐసీఎఫ్ సభ్యులకు సన్మానం



ఏఐసీఎఫ్ రాష్ట్ర కమిటీ నూతన సభ్యులను గాంధీనగర్ డివిజన్‌లో ఎంబీ చర్చి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. ఈ క్యాక్రమంలో చర్చి చైర్మన్ ఎస్‌టీ ప్రకాష్, కార్యదర్శి ఐఏ శ్యామ్‌ప్రసాద్‌రావు, ప్రాపర్టీ ఇన్‌చార్జి ఏఎల్ ప్రకాష్, పాస్టర్ డానియల్ ప్రకాష్, జయ డానియల్ ప్రకాష్, చర్చి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

- చిక్కడపల్లి, జూలై 29(ఆంధ్రజ్యోతి)